NINTH CLASS MODEL PAPER - 2 (AP)

SUMMATIVE ASSESSMENT - 2 (2022-23)

TELUGU

Time: 3 Hrs. 15 Min. **Max.Marks: 100**

సూచనలు: 1) ప్రశ్నపత్రంలో 3 విభాగాలుంటాయి.

2) ప్రశ్నపత్రం చదువుకోవడానికి 15 నిమిషాలు జవాబులు రాయడానికి 3 గంటలు సమయం ఉంటుంది.

3) ప్రశ్నలన్నింటికీ సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.

4) సమాధానాలు స్పష్టంగా, గుండ్రంగా రాయాలి.

విభాగం – I

I. అవగాహన – ప్రతిస్పందన (32 మార్కులు)

1. కింది పద్యాల్లో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి. **1 × 8 = 8**

అక్కట! లాఁతులైనఁ బగతైనను జంపన కోరనేల? యొం
డొక్క తెఱంగు లేదె? యది యొప్పదె? బంధు సుహృజ్జనంబులా
దిక్కున నున్నవారు, గణుతింపక సంపదకై వధించి దూ
తెక్కుట దోషమందుటను నీ దురవస్థల కోర్వవచ్చునే?

(లేదా)

ఫలము ల్మెక్కెడివారు తత్ఫల రసాస్వాదక్రియాలోలురై
పలుమాఱమ్మధురత్వమున్నుతుల సంభావింతురేగాని, త
త్ఫల హేతుక్రమవృక్షముం దలపరెవ్వారైన, నట్లే రమా
కలితు ల్భోగములన్ భుజించుచు నినుం గన్నెత్తియుంజూతురే?

2. కింది పద్యాల్లో ఒకదానికి పాదభంగం లేకుండా పూరించి, భావం రాయండి. **1 × 8 = 8**

పవి పుష్పంబగు ..... శ్రీకాళహస్తీశ్వరా!

(లేదా)

మునుమునుబుట్టె ..... దయాగుణముల్లసిల్లగన్

3. కింద ఇచ్చిన సంఘటనలను వరుస క్రమంలో రాయండి. **4 × 2 = 8**

అ) సత్యశోధక సమాజం ఆధ్వర్యంలో మొదటి వివాహాన్ని 25.12.1873న సమాజం పద్ధతిలో జరిపించాం.

ఆ) 1873, సెప్టెంబరు 23న సత్యశోధక సమాజాన్ని ఆవిష్కరించుకున్నాం.

ఇ) ఈ సత్యాన్ని అంగీకరించిన వారెవరైనా సత్యశోధక సమాజంలో సభ్యుడు కావొచ్చు.

ఈ) మా ఆలోచనలు అన్నిచోట్ల విస్తరించేందుకు సంఘం పెట్టాలనుకున్నాం.

4. కింది అపరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. **4 × 2 = 8**

కందుకూరి వీరేశలింగం పంతులు 1848, ఏప్రిల్ 16 నుంచి 1919, మే 27 వరకు జీవించారు. ఇతను సంఘసంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి. రావు బహద్దుర్ బిరుదు పొందారు. భార్య పేరు బాపమ్మ. ఆమెనే రాజ్యలక్ష్మి అని పిలిచేవారు.

www.eenadupratibha.net

కందుకూరి తల్లిదండ్రులు సుబ్బారాయుడు, పున్నమ్మ. హితకారిణి సమాజం అనే ధర్మసంస్థను స్థాపించి తన ఆస్తిని మొత్తం దానికి ఇచ్చేశారు.

ప్రశ్నలు: 1) రావు బహద్దుర్ ఎవరు?

2) బ్రహ్మసమాజాన్ని కందుకూరి ఎక్కడ స్థాపించారు?

3) ధర్మసంస్థ పేరేమిటి?

4) పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

విభాగం – II

II. వ్యక్తీకరణ – సృజనాత్మకత (36 మార్కులు)

కింది ప్రశ్నలకు 4 – 5 వాక్యాల్లో జవాబులు రాయండి. **3 × 4 = 12**

5. శివతాండవం రచించిన కవి గురించి రాయండి.

6. ఆత్మకథ ప్రక్రియను వివరించండి.

7. వివేకానంద స్వామి పాత్ర స్వభావం రాయండి.

కింది ప్రశ్నలకు పది వాక్యాల్లో సమాధానాలు రాయండి. **3 × 8 = 24**

8. తెలుగు భాష వచ్చి కూడా కావాలని ఆంగ్లంలో మాట్లాడేవారు ఎదురై, మీతో ఆంగ్లంలోనే మాట్లాడితే మీకెలా ఉంటుంది? మీరేం చేస్తారో రాయండి.

(లేదా)

చిన్నతనంలో ఉన్న ఊహాశక్తి పెద్దవారవుతున్న కొద్దీ ఎందుకు పోతుంది? ఆలోచించి రాయండి.

9. సామ్యవాద వ్యవస్థ కోసం డాక్టర్ రామకృష్ణారావు చేసిన కృషి ఏమిటి?

(లేదా)

గిడుగు వేంకట రామ్మూర్తి జీవిత విశేషాలు సంక్షిప్తంగా రాయండి.

10. ఈ గేయంలో 'పొరలు లేచినయట్లు విరులు కదలినయట్లు' మొదలైన అంత్యప్రాసలున్నాయి కదా! ఇవి చదువుతుంటే లయాత్మకంగా ఉండటం వల్ల ఆనందం కలుగుతుంది. ఇలాంటి వాటిని కొన్నింటిని గ్రహించి వాటితో చిన్న కవిత/గేయం రాయండి.

(లేదా)

ఈ రోజుల్లో కాలుష్యం, ఇతర కారణాల వల్ల కొన్ని పక్షులు, జంతువులు కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడింది. వీటిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ కరపత్రం తయారుచేయండి.

విభాగం – III

III. భాషాంశాలు (32 మార్కులు)

11. పగ ఉంటే పామున్న ఇంటివలె ప్రమాదం తెస్తుంది.

ఈ వాక్యంలోని అలంకారాన్ని గుర్తించి రాయండి. **2 మార్కులు**

12. కింది పద్యపాదానికి గురు లఘువులు గుర్తించి గణ విభజన చేసి ఏ పద్యపాదమో రాయండి. **2 మార్కులు**

ఆ దుర్యోధనుఁడంత మాత్రమును జేయంజాలఁడోకాని, పెం

కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి. **4 × 2 = 8**

13 అ) ఎవరిని <u>అధిక్షేపించడం</u> మంచిది కాదు. (గీత గీసిన పదానికి అర్థం రాయండి.)

ఆ) <u>కోరకములు</u> చాలా బాగున్నాయి. (గీత గీసిన పదానికి అర్థం గుర్తించి విడిగా రాయండి)

అ) మొగ్గలు ఆ) పువ్వులు ఇ) కాయలు ఈ) తోటలు

www.eenadupratibha.net

14. అ) అనుకున్నది సాధించినప్పుడు మోదం కలుగుతుంది. (గీత గీసిన పదానికి పర్యాయ పదాలు రాయండి)

ఆ) వెన్నెల చాలా అందంగా ఉంది. (గీత గీసిన పదానికి పర్యాయ పదాలు గుర్తించి విడిగా రాయండి.)

అ) కుముదము, కౌముది ఆ) చంద్రిక, చంద్రుడు ఇ) కౌముది, చంద్రిక ఈ) తెలుపు, శ్వేతం

15. అ) తెలుగు భాష మధురమైంది. (గీత గీసిన పదానికి వికృతి పదం రాయండి)

ఆ) మౌక్తికముల దండ అందంగా ఉంటుంది. (గీత గీసిన పదానికి వికృతి పదం గుర్తించి విడిగా రాయండి)

అ) ముత్యము ఆ) ముత్యాలదండ ఇ) మాణిక్యము ఈ) కెంపు

16. అ) ఆకసములో నక్షత్రాలు మెరుస్తున్నాయి. (గీత గీసిన పదానికి ప్రకృతి పదం రాయండి)

ఆ) శ్రమ పడితే లచ్చి లభిస్తుంది. (గీత గీసిన పదానికి ప్రకృతి పదం గుర్తించి విడిగా రాయండి)

అ) లక్మి ఆ) లకిమి ఇ) లచ్మి ఈ) లక్ష్మి

కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి. **6 × 1 = 6**

17. దేనికీ భయపడుట మంచిది కాదు. (గీత గీసిన పదాన్ని సంధి విడదీసి రాయండి)

18. ఆ + పులి - ఈ సంధి పదాలను కలిపి రాయండి.

19. ఏ స్త్రీ పేదరాలు కాదు. (గీత గీసిన పదం ఏ సంధికి చెందిందో గుర్తించి విడిగా రాయండి.)

అ) రుగాగమ సంధి ఆ) అత్వ సంధి

ఇ) సవర్ణదీర్ఘ సంధి ఈ) లు, ల, న, ల సంధి

20. తెల్లగుర్రంను శ్వేత అశ్వం అంటారు. (గీత గీసిన పదానికి విగ్రహవాక్యం రాయండి.)

21. మర్రిచెట్టు విత్తనం చిన్నది. చెట్టు పెద్దది. (గీత గీసిన పదం ఏ సమాసమో రాయండి.)

22. చిన్నపిల్లల పలుకులు తేనె మాటలు. (గీత గీసిన పదం ఏ కర్మధారయ సమాస పదమో గుర్తించి విడిగా రాయండి.)

అ) ఉపమాన ఉత్తరపద ఆ) ఉపమాన పూర్వపద

ఇ) విశేషణ పూర్వపద ఈ) విశేషణ ఉత్తరపద

కింది జాతీయాలకు సూచించిన విధంగా జవాబులు రాయండి. **3 × 2 = 6**

23. కొందరు ఎత్తిపొడుపు మాటలతో బాధిస్తారు. (ఈ వాక్యంలోని జాతీయాన్ని గుర్తించి విడిగా రాయండి)

24. గజస్నానం - ఈ జాతీయాన్ని ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.

25. అరణ్యరోదనం - ఈ జాతీయాన్ని ఉపయోగించి సొంతవాక్యం రాయండి.

కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి. **8 × 1 = 8**

26. స్వభాష మధురంగా ఉండును. (ఈ వాక్యానికి సరైన ఆధునిక వచనం గుర్తించి విడిగా రాయండి.)

అ) స్వభాష మధురంగా ఉంటుంది.

ఆ) స్వభాషా మాధుర్యం ఎనలేనిది.

ఇ) స్వభాష మధురంబుగా ఉండును.

ఈ) స్వభాష మధురమ్ముగా ఉండును.

27. ఈ మధ్య పిల్లలకు అల్లరి తగ్గింది. (ఈ వాక్యానికి వ్యతిరేకార్థక వాక్యం రాయండి.)

28. కింది పదాల్లో వ్యతిరేక అర్థాన్నిచ్చే క్రియను గుర్తించి రాయండి.

అ) విని ఆ) వింటూ ఇ) వినక ఈ) వింటే

www.eenadupratibha.net

29. వ్యాసుడు మహాభారతాన్ని రచించాడు. (ఈ వాక్యాన్ని కర్మణి వాక్యంలోకి మార్చి రాయండి.)

30. అమ్మ పాటను పాడింది. (ఈ వాక్యం కర్మణి వాక్యంలోకి మార్చినప్పుడు ఇలా ఉంటుంది.)

అమ్మ చేత పాట ..... (ఖాళీ పూరించి వాక్యం విడిగా రాయండి.)

31. అందరూ లేచి నిలబడండి. (ఇది ఏ రకమైన వాక్యమో రాయండి.)

32. నేను పద్యం చదవగలను, రాయగలను. (ఇది ఏ రకమైన వాక్యమో రాయండి.)

33. బాగా చదివితే మార్కులు వస్తాయి. (ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించి విడిగా రాయండి.)

అ) అప్యర్థకం ఆ) సంశ్లిష్టం ఇ) సంయుక్తం ఈ) చేదర్థకం

రచయిత: సీహెచ్.వి.సూర్యనారాయణ శర్మ

www.eenadupratibha.net